సుహిత శతకము.

ఇది

ఆంధ్ర క్రైస్తవ జనోపయోగార్థము

మల్లెల దావీదు చే

రచింపఁబడియె.

GEMS
FROM THE BIBLE

BY

MALLELA DAVID

author of "Jonah's Biography"

"History of Samuel"

and "Streemargadar…"

మ. రా. రా. శ్రీ. కొమ్మా పుల్లయ్యగారి
స్వకీయ
శ్రీకన్యకాపరమేశ్వరీ ముద్రాక్షరశాలయందు
ముద్రింపించి ప్రకటింపఁబడియె.
బాపట్ల.

వెల ఒకఅణా] 1920 [మొదటికూర్పు 1250.

OPINIONS. అభిప్రాయములు.

REV. D. ANANTHAM, B. A. the Editor of "Hithavady" "Messenger of Truth" &c., &c. Madras writes as follows on 6—9—10.

Your *Telugu Poem* "సుహితశతకము" I have read through with pleasure and I am impressed with its simplicity and clearness of expression. Our Christian writers generally write verses in the words of scripture without any attempt at adaptation to the idias and expressions known to people genarelly; you have to some extent avoided this, and so your *Gems* read smoothly and the idias appeal to the reader's heart.

బాపట్ల. ఎ. బి. మిషన్ ట్రెయినింగ్ స్కూలు ఆంధ్రపండితులగు బ్రహ్మశ్రీ, ఓ. వెంకటేశ్వరశాస్త్రిగారు ఇట్లనివారి యభిప్రాయమును వెల్లడిచేయుచున్నారు.

ఈ సుహితశతకము, మంచి ముత్తియములబోలు నూఱు తేటగీతులతోఁ గూడి వినువారివీనులకు వింతగొల్పుచుఁ, గ్రైస్తవమత ధర్మసదాచారమును దెల్పు తేటమాటలతో బాలురకు సహితమత్యంత సులభముగా గ్రాహ్యమగునంతటి చక్కటి పద్ధతితో మఱెలడావీసుగారిచే రచియింపఁబడియచ్చొత్తింపఁబడియున్నది. గాన నీపొత్తమును జదువరులగు క్రైస్తవసంఘమువారెల్లరును మిక్కిలి యాదరణవిశ్వాసములతో గ్రహింపఁగలరనినమ్ముచున్నాఁడ.

పీఠిక.

తెనుఁగు క్రైస్తవులయందు నీతిశతకములరుదని యెల్ల వారికి విశదమే గదా? అయిన నిట్టికొఱంతను దీర్పనాకు ను స్వాధ్యాయమైనను దైవసహాయమును వహించి శ్రీయేసు రక్షకునిగూర్చి గ్రామములయందుఁ బ్రకటించుబోధకుల కు, పాఠశాలలయందు విద్యనుగఱపునోపాధ్యాయులకు బాలి కా బాలురకు, వేయేల యెల్లరకు నీతి బోధకమును సత్యాం శసంయుక్తము, నగునటులు బైబిలునందలి సువర్ణసూ త్రములనుబద్యరూపముగామార్చిసులభ శైలిలో నీసుహి తశతకమునుగూర్చితి. మఱియుఁజదువరులకుఁ బ్రయాస ములేక విశదముగా నుండ ననుకరణములు (Bible Quotations)ను సహా ప్రతి పద్యాంతమునఁ జేర్చితి. కాఁబట్టి క్రైస్తవ మతాభిమానులెల్లరు దీనిసన్మానించి సమాదరించి నాకుఁ బ్రోత్సాహమును గలిగింపఁ బ్రా ర్థితులను. జగదీశ్వరుఁడీపుస్తకమును దీవించుఁగావుత.

10-10-10,
బాపట్ల.

ఇట్లు, బుధవిధేయుఁడు,
మల్లెల దావీదు.

సుహిత శతకము

తేటగీతములు.

1. శ్రీకరుండై లోకగురుండై సు♦శ్లోకుండై సు
యాకరుండై ... ప్రా♦ణాధిపుండై
నాకనాథుడై ... ♦ ...
సతతంబును భక్త ... ♦ ... సుహిత.

... 1. 8; ... 106. 1.

2. భవ్యములు ... ♦ భవ్యము ...
నిత్యము ... ♦ నిత్య ...
సత్యము గుణమ్ము ... ♦ సత్య ...
యాచమనులకును సదా ♦ మొలము సుహిత.

సంఖ్య 6: 24.

3. ఈశ్వరుండొక్కడే ... ♦ ...
మతమొకటి ... ♦ ... సుమ్ము
కులము ... నైతమొకటి సర♦కులము ...
సర్వ మొక్కటియని సమ్ము♦ము ... సుహిత.

ఎఫెసీ 4: 5—6.

4. దేవస్వరూపం దొకదానిఁ◆దెచ్చి బొమ్మఁ
జేసి వేల్పని సేవింప◆దోసమౌను
తన్నుఁ బ్రతిమగ నెంచు పా◆తకులఁ బ్రభుఁడు
ఘోరముగ శిక్ష జేయంగఁ◆గోరె సుహిత.

నిర్గము 20: 3—6.

5. విగ్రహములకు ముక్కుట◆నేత్రతనము
చాల సిగ్గుగఁగాక కొయ్యల◆నాలఁ గొల్వ?
వరములిచ్చునె నోరున్నఁ?◆గరములుండి
వరుల రక్షింపఁ జాలునె?◆యరయ సుహిత.

కీర్తనలు 115: 4—8.

6. ఆత్మరూపముఁ జెందు◆నప్రమేయుఁ
డా యెహోవాను మనసార◆నను దినంబు
నాత్మ సత్యములఁ గొలువ◆నంచితంబఁ
టంచు నీ వెంచి యోలి భ◆జించు సుహిత.

యోహాను 4: 24.

7. వ్యర్థముగ దైవనామము◆పల్కు జనుఁడు
వరములను బొందనేర్చునె?◆ధరణియందు
నీశ్వరాజ్ఞలఁ గైకొంచు◆నెవఁడు మనునొ
యతఁడె మోక్షంబునకు నర్హుఁ◆డౌను సుహిత.

నిర్గము 20: 7; మత్తయి 7: 21.

8. బలములను మించుఁ బ్రార్థనా♦బలము మానక
ప్రార్థనము వేగముగల♦ధనికుఁడు
విభుని దీవనలను గొల్ల♦విచ్చుఁ గానఁ
దెంపు లేక క్రియనుఁ బ్రా♦ర్థింపు సుహితా.

యాకోబు 5:161—8; మత్తయి 6 6.

9. ఘనయెహోవ సృష్టించె♦నాఁ డెంతఁగఁ
బ్రభువు సృష్టిగల్పి పరిశుద్ధ♦పఱచెఁ గనుక
నాచరించుము ప్రభుదిన♦మును ఘనముగను
నాఁడు పనిమాని జగదీశు♦వేఁడు సుహితా.

నిర్గమ 20: 8—11.

10. పుడమిఁ గడగండ్లఁ బొందుచుఁ♦బుట్టినయపుడు
గని సురక్షితముగను రో♦గముల నైనఁ
జక్కఁగను గాచి పెంచెడి♦సదయులైన
తల్లిదండ్రులఁ బోషింపఁ♦దెల్లు సుహితా.

ద్వితీ 5: 16.

11. భ్రాతదయ గల్గియుండుము♦ప్రీతిఁబొడి
నరులఁ జంపినచో నగు♦నరకబాధ
కీడు సేయంగఁ గోరిన♦కీడె మూఁడు
నిమ్మహి స్వహత్య సేయఁబో♦పమ్ము సుహితా.

I. యోహాను 3: 15; సామెతె 11: 27

12. ప్రజలు నిందింత్రు సర్వదా♦నగయు రేఁగు
సత్వ ముడుగును రోగముల్♦సరగ వచ్చు
నిత్య సౌఖ్యము నశియించు♦నీతి తొలఁగుఁ
గాన వ్యభిచరించుట వెస♦మాను సుహిత.

సామెతలు 5: 3—14; ద్వితీ 5: 18.

13. లోకధనమును గడియింపఁ♦బోకు సుమ్ము
యపహరింతురు తస్కరు♦లవియు లగుచు
స్థిర ధనాలను శ్రేష్ఠనా♦ద్యంపు సుస్వ
కర్తనడిగిన ప్రాప్తించుఁ♦గదర సుహిత.

మత్తయి 6: 19—20.

14. పాపమున• గలిపి యార్జింపఁ♦బడిన నూఱు
రత్నములకన్న న్యాయమా♦యుత్తమునను
జేర్చఁబడినటి యొకచిన్న♦చిల్లిగవ్వ
వేయి విధముల శ్రేష్ఠమా♦వినర సుహిత.

సామెతలు 16: 8.

15. పరధనంబును గాంక్షింపఁ♦బరువు లేమి
దొంగతనమువలన మాన♦భంగ మగును
వడిగఁ బరధనాపేక్షను♦విడచి యీవు
నీదు కలిమితోఁ దనివొంద♦రాద? సుహిత.

లూకా 12: 15; ద్వితీ 5: 19—21.

16. సర్వసంపద లున్ననుఁ♦గర్వపడక
జ్ఞానివైన నహ్వాంగ నజ్ఞాని ననక
జేతనైనను గలదన♦జేత ననక
నీఘనంబెల్లఁ బ్రభుకీయ♦ నొప్పు సుహిత.

సామెతలు 3: 7; I కొరింథీ 3: 18–21.

17. ప్రీతిఁగ సుజ్ఞానధన మొసఁగ♦నీశ్వరుండు
గర్త మహిమార్థ మాఘన♦కార్యములకు
సాధనంబుగ నుంచిన♦స్వామియేసు
మున్ను సంపత్తులు దీవించ♦నొప్పు సుహిత.

యాకోబు 1: 17; దానియేలు 2: 21.

18. ధనము ఘనము విద్యాభ్యాస♦మును సమస్త
మైన జ్ఞానవరారంభించ♦నైన దెద్ది?
యద్దియే యెహోవా సుభయముఁ♦టంచు నెఱిఁగి
మనుమి ప్రభుభక్తి మనమునఁ♦గొనుచు సుహిత.

సామెతలు 15: 33.

19. క్షేమ మొదవును లెస్సగఁ♦ బ్రేముమునను
ధాత్రి బైబిలునకు ధర్మ♦సూత్రమైన
ప్రేమ శూన్యముగానున్న♦ధీమతియును
గణ గణ మనుకంచును బోలుఁ♦గాదె? సుహిత.

I కొరింథీ 13: 1; రోమా 13: 10.

20. జ్ఞానమెల్లమి గడించు సు♦జ్ఞాని మాడ్కి
సర్వసంపాద్యమున వివే♦చనముఁ గూర్చు
మరియు కరము స్థిరించి నీ♦కంత్యదినము
మహిమమకుటమ్ము దిపి సిద్ధ♦పర్చు సుహిత.

సామెతలు 4:

21. గర్వమను సకలశ్రీములకుఁ♦గారణంబు
గర్వమునఁ జెడె నలదూత♦కరమెసంగి
కలుగకున్న కలహములు♦గరువమునను?
గర్వనిర్భునకు హేయముంచు♦గాఁడె? సుహిత.

సామెతలు 16; 18; 28: 25.

22. బంధుమిత్రాదులకుఁ బ్రాణ♦భంగమైన
సఖులకష్టములోగి నిను♦సలమియున్న
సత్యమె జయమం టంచును♦నిత్యమెలమి
అనృత మాడకుమి రవంత♦యైన సుహిత.

జెకర్యా 8: 16; ఎఫెసీ 4: 25.

23. కోపగింపకు మొరులపైఁ♦గ్రోధమునను
కూర్మి నశించుఁ బగ రేఁగుఁ♦గుణము చెడును
కోపి కష్టాకరంబగు♦♦శాపమొందుఁ
గినుక పుట్టిన సైతాను♦గొనము సుహిత.

మత్తయి5: 22;ఎఫెసీ 4: 26;—27.

24. విడువకుమి కృపాసత్యముల్ ♦ వెడఁగుపనుచు
బహిర్వస్త్రము మనసుకు ♦ ముద్రవైచి
కంఠభూషలుగా వాని ♦ గణన సేయు
మపుడు దేవుఁడు దీవించు ♦ నవని సుహిత.

సామెతెలు 3: 3.

25. శాంతియు సఖ్యము సౌఖ్యము ♦ పూర్ణముగను
మానవావళి కతిసమా ♦ ధానమునను
దైవతనయులు గన సమా ♦ ధానయుతులు ?
వెస సమాధానమును గూర్చ ♦ వెదకు సుహిత.

I పేతురు 3: 11; కొలస్సై 3: 15; మత్తయి 5: 9.

26. శాంతమును తోడవున్నచోఁ ♦ గాంతిచూపె
జగడము జయింప దీనికి ♦ శక్తికద్దు
శాంతమేరకుయుంపుప్రస ♦ చ్ఛాంతికొఱకు
దీర్ఘశాంతుఁడగు ప్రభుఁ బ్రా ♦ ర్థించు సుహిత.

హెబ్రీ 10: 37; సామెతెలు 15: 18; II పేతురు 3: 15.

27. నీదు సద్వర్తనముఁ గని ♦ నిఖిలజనులు
సత్యసంధుని భక్తితో ♦ సన్నుతింప
నిర్ధరను మనోవాక్కాయ ♦ శుద్ధితోడ
వారి సంతోషపరపఁగఁ ♦ గోరు సుహిత.

మత్తయి 5: 16.

28. అణఁచి హరియించు వేగ స♦ద్గుణగణముల
ఘనము ధనమును బోఁగొట్టి♦కష్టకడకు
నాత్మనాశమునకు హేతు♦వగుచునగుచు
మద్యపానమునే ముట♦మాను సుహిత.

సామెతలు 23: 29—30.

29. వినకు దుర్బోధనము విని♦వేకముబ్బుఁ
గష్టమునఁగన యవివే♦కమునవోలి?
విలసు దుర్యోచనలవల్ల♦హృదయమందు
వి స్తరించును దురితము♦వెసను సుహిత.

హెబ్రీ 13:9; సామెతలు 6: 17—19; 15:26.

30. వ్యర్థసంభాషణము సల్ప♦వలదుసుమ్మి
గూటమిఁ జేసిన నొరులు ని♦న్నపహసింతురి
నీవు పల్కెడు ప్రతిమాట♦నిశ్చయముగఁ
బ్రభువిమర్శనమునకుఁ దేఁ♦బడును సుహిత.

సామెతలు 13:3; మత్తయి 12:36—37.

31. దుష్టసాంగత్యముం జేయ♦నిష్టపడకు
కష్ట నష్టముల కదియా♦కరము సూవె
శిష్టులగు వారితో సదా♦గోష్ఠి చేయు
మదియు శ్రేయంబు నొందించు♦నవని సుహిత.

I కోరింథి 15: 33.

32. ప్రకటముగ రక్షణసుర♦త్నాకరమగు
దేవవాక్యముఁ బఠియించు♦ దినదినంబు
నాత్మకాహారమయ్యది♦యసియొఱుంగు
వేగ వాగ్దానరత్నముల్♦ వెదకు సుహిత.

కీర్తనలు 1: 1—2.

33. అగ్ని బంగారునకు మొగి♦ నధిక కాంతి
నిచ్చునట్లు భక్తునకు ని♦ఘ్యూలను దలఁప
సుఖచిరంబుగ బ్రభుఁ డంపు♦ శోధనముల
భక్తి విశ్వాసములు దృఢ♦పఱచును సుహిత.

యాకోబు 1: 12; I పేతురు 1: 7.

34. అన్నవస్త్రములను గూర్చి♦ యనుదినంబుఁ
జింత సేయకుమీ ప్రభు♦ వంతయైన
ఖగములకు నెరఁబూలకుఁ♦ దగినసొగసు
నొసఁగుఘన దేవుఁడె నీకిత♦ మొసఁగు సుహిత.

మత్తయి 6:25—35.

35. ఉపవసించుట భక్తుల♦కుచితమౌను
పరిసయ్యులు తొల్లిసల్పిన♦ పగిదిఁ గాక
నాఁడు కడుభయభక్తివి♦నయముతోడఁ
బ్రభుని క్రియలను ధ్యానింపఁ♦ బాడి సుహిత.

మత్తయి 6: 17—18.

36. కర్ణసత్త్వముఁ దాల్చి ని♦ష్కపటముగను
మిత్రులని యెంచి ప్రేమించు♦శత్రుజనులను
నిన్ను దూషించువారికై♦నీవు వేఁడు
కీడు సరణించు మెక్కుడు మేలు♦తోడ సుహిత.

మత్తయి 5: 44_45; రోమా 12:

37. సజ్జనాళిని మైత్రితో♦సత్కరించు
వినయమును జూపుచుండుమి♦విబుధులకును
బరుల వంచింప నెంచుట♦పాపమండ్రు
సర్వనరులకు మన్నన♦సల్పు సుహిత.

నిర్గమ 22: 28; రోమా 13: 1 —2.

38. ఆదరించుమి దయ నీస♦హోదరులను
ఖిన్నులను సదా యోదార్చు♦కీడొనర్చు
నరుల క్షమియించి దీవించు♦మరి తెలసఁగఁ
బరులఁ బ్రేమించుటయె ముక్తి♦పదవి సుహిత.

రోమా 13: 8; తెస్సలో 5: 11.

39. కలుషజాలముఁ గావించి♦యలసిసొలసి
పాపభరము భరించెడి♦పతితులార!
వడిగ నాపజ్జఁ జేరిన♦యెడల శ్రమముఁ
దీసి రక్షింతునని క్రీస్తు♦దెల్పె సుహిత.

మత్తయి 11: 28.

40. వినుమి యవినీతుఁడగువాఁడె♦విఱ్ఱవీఁగు
నెఱుకగలవానివలె నటి♦యించు నెపుడు
జ్ఞాని సతముండకుండు నె♦మౌనముగను?
నిండుకుండ తొనంగమి♦నిజము సుహిత.

సామెతలు 15: 16; 11: 12.

41. నీతిమంతుల దీవించు♦నింగిఱేఁడు
వేకువ వెలుఁగువలె నుండు♦వీరిత్రోవ
యిడుములఁ బడరేనాటికిఁ♦బుడమియందు
నీతి మృతినుండి రక్షింప♦నేర్చు సుహిత.

సామెతలు 4: 18; 11: 4.

42. సోమరితనముఁ ద్యజియించు♦చీమరీతి
సుఖమునకు వెంటఁ గష్టంబు♦సూవెయెపుడు
పాటుపడువాఁడు కూటికిఁ♦బాత్రుఁడగును
కాయకష్టములాభించుఁ♦గదగ? సుహిత.

సామెతలు 6: 6—11; 13: 11; మత్తయి 10: 10.

43. విశ్వసింపకు శకునముల్♦విశ్వాసుఁడు
వెఱ్ఱిపట్టును సోదియు♦వినుటవలన
నిక్కమొక్కించుకయు లేదు♦చక్కఁజూడ
నీదుగుఱియంతె ప్రభుకడ♦నిల్వు సుహిత.

లేవీయ 19: 26; 31.

44. ఒకపలు నిను స్తుతి జేసిన • నుబ్బఁగూడ
దాత్మసంపన్న మొందైన • సర్వ మగునె?
యుసఁగి మసఁగి పరివర్తించు • మల్లనాఁడు
కర్త శిష్యుల పదములఁ • గడిగె సుహిత.

యోహాను 13: 4—17; సామెతలు 15: 21.

45. ధన్యులుగద కనికరహృ • దయులు? వారు
పొందుదురు దయాను ఘనిసం • పూర్ణకరుణ
మఱి దివారాత్రములునీతి • కొఱకుధ్యాన
మును సల్పువారు లేగదా • ఘనులు? సుహిత.

మత్తయి 5: 7; కీర్తనలు 1: 2.

46. పావనాత్ములు పూజ్యులు • కావునఁబరి
శుద్ధుఁడగు భగవంతునిఁ • జూడఁగలరు
దీనమానసుల్ పరమేశు • దీవెనలను
బడయుదురని క్రీస్తుప్రభుఁడు • పల్కె సుహిత.

మత్తయి 5: 1; 8.

47. మహిని నీహృదయాబ్జము • మండితముగు
దేవళంబని భావిఁగఁ • దెలిసికొమ్ము
దాని శుభ్రతనుంచినఁ • దత్క్షణంబ
యేసుఁ డట నివసించి ని • న్నేలు సుహిత.

I కొరింథీ 3: 16.

48. ఎంచుకొనకు స్వకీయుండ ♦ నంచు యేసు
ప్రభునిరుధిరముచేఁగొనఁ ♦ బడితివీవు
గనుక సర్వాంగముల నెల్లఁ ♦ గర్త సేవ
కొనముపకరించుమి లలిఁ ♦ గోరి సుహిత.

I కొరింథీ 6:19.

49. వరవృద్ధులఁ దండ్రిఁగను ♦ బరతరుణులఁ
దమ్ములుగ నీమనమునఁ ♦ దలఁచి యావు
నీతిబోధనములఁ జేసి ♦ నిత్యమును
నెనరుఁజూపుము [illegible] ♦ [illegible] సుహిత.

I తిమోతేయు 5: 1—2.

50. సర్వశాస్త్రములను తెన్న ♦ జదివియున్న
శ్రేష్ఠమైన యుద్యోగము ♦ సేయుచున్న
యూన దైశ్వర్యములు నీకు ♦ సమరియున్న
స్వామి భక్తిలేకున్న ని ♦ ష్ఫలము సుహిత.

1 తిమోతేయు 6: 11.

51. పరుల నేరముల్ జూడక ♦ కరుణమీఱ
నీవు క్షమియింప నెంచిన ♦ నీదు దోస
రాసులను యేసునాధుండు ♦ దీసివేసి
నిన్ను మన్నించుఁ దప్పక ♦ నెమ్మి సుహిత.

మత్తయి. 6: 14—15.

52. నీతిసత్యకవచమును♦నీవు తొడిగి
లలితసమాధానపాదుక♦లనుధరించి
భక్తివిశ్వాసములను డా♦లుబట్టి ధృతిని
నాజిసేయుము సైతానుఁ♦గెలువఁగ సుహిత.

ఎఫెసీ 6: 14—17.

53. ఆశ్రయుండగు క్రీస్తుయేసు♦నాశ్రయింప
దండనాభీతి శిక్షయు♦నుండఁగలవె?
యెవఁడు శిక్షింపనేర్చును♦యేసు ప్రజల?
దైవమేభక్తులకు నెఱ♦త్రాత సుహిత.

రోమా 8:1; 33—34.

54. ఆపదలయందు దుఃఖంబు♦నందు మఱియు
వ్యాధిబాధలలోఁ గ్రీస్తు♦నాథుఁడొకఁడె
నిత్య విశ్వాసపరులను♦నీతి మెఱయు
క్షేమవంతులుగాఁగ ర♦క్షించు సుహిత.

కీర్తనలు 46: 1; యెషయా 25: 4; నహూము 1: 7.

55. పరఁగ నా పేరఁ గూర్చుండి♦భజనసేయు
వారిసభమధ్య నేఁ జేర♦వత్తుననుచు
యేసు సెలవిచ్చెనని మది♦నెఱుకగల్గి
వేగ సత్కూటములకు నీ♦వేగు సుహిత.

మత్తయి 18: 20.

56. మాయకాయముల హరించు♦మారకులకు
వెఱువ వలదీవొకింతయు♦వినుమి నీదు
ప్రాణదేహంబుల నరక♦బాధనుంచు
భీకరుండగు క్రీస్తుకు సదా♦బెగడు సుహిత.

మత్తయి10: 28.

57. సదయ హృదయుండవై నీవు♦సకలజనుల
దోసముల నెన్నకుంటయె♦వాసిగనుము
సుక్రియలు సల్పుచీవు ని♦ర్దోషులైన
జనులఁ బరియాచకము సేయఁ♦జనదు సుహిత.

మత్తయి 7: 3—5.

58. వందనము లాచరించుమీ♦వందలకికిని
నిరతము కృతజ్ఞతనుజూపు♦నీకు మేలు
సేయునీ సోదరాళికిం♦బాయ కెప్పు
డిదియ ప్రభునిష్టమని మది♦నెఱుఁగు సుహిత.

I థెస్సలో 5 : 18.

59. క్షితిని వెలయుచున్న సమస్త♦మతపితతిని
బూర్ణముగఁ బరీక్షించి సం♦పూర్ణమయిన
మంచిదగు దానినె యనుస♦రించుసుమ్మి
కండ్లు మూసికొని చనిన♦ముండ్లు సుహిత.

I థెస్సలో 5 ; 21.

60. దుష్టుఁ డొనరించుచుండెడి దుష్కృతములె
వాని బరబర నీడ్చును వాటమైన
మండుచుండు నరకవహ్ని గుండమునకు
యుగయుగములటఁ బెనుబాధ లుండు సుహిత.

సామెతలు 5 : 22.

61. ఎవఁడు తన మేలెకోరుచు నిరుగు పొరుగు
నున్న వారి క్షేమముఁ జూచి యోర్వలేక
వారిఁ జెఱుపంగ నెంచునో వాఁడె తలఁప
నెంతమాత్రము వర్ధిల్లఁ డిలను సుహిత.

సామెతలు 3 : 29—32.

62. సజ్జనుల మార్గముం జూచి తొలఁగి పొమ్ము
బంధురంబుగఁ గలదట యంధకార
మద్దిగొంచుఁ బోవును నరకాగ్నిలోకి
నెఱుఁగి వ్యాలుమీఁదఁ గాల్పెట్ట నేల? సుహిత.

సామెతలు 4: 14, 15, 19.

63. ఇతరు లేది సేయుట నీకు నిష్టమౌనొ
యాయదొనరింపు మొరుల కసూయ లేక
కొలుచు కొలఁత చొప్పన నీకుఁ గొలువఁబడును
సర్వవేదంబుల కిదియె సరణి సుహిత.

లూకా 6 : 31.

64. భోజనము పానములఁగల్గు ♦ భోగమరయఁ
పరమరాజ్యము కాదనఁ ♦ బడును జూవె
నీతిచిరసమాధానంబు ♦ నిక్కమైన
పావనాత్మమోదము సుమీ ♦ పరము సుహిత.

రోమే 14: 17.

65. అతిముదంబున దేవరా ♦ జ్యంబునీతి
నరసి మును వాసి ధ్యానించు ♦ నతఁడె తలఁపఁ
బెంపునొందఁగ నాశీర్వ ♦ దింపఁబడియుఁ
బుడమియందు సమస్తముఁ ♦ బడయు సుహిత.

మత్తయి. 6: 33.

66. ఏరికూరక ప్రభురాజ్య ♦ మీయఁబడును?
యెవరి కాకాశరాజ్యంబు ♦ భవనమగును?
యెరికిఁ బరలోకసుసుఖ ♦ మెక్కుడుండు?
దేవభక్తులకని యేసు ♦ దెలిపె సుహిత.

మత్తయి 5: 3, 10.

67. యావదవయవములఁ జిన్న ♦ దైన నాల్క
నిఖిలకార్యములను మెయి ♦ నిర్వహించుఁ
గనుక దానిజయింపదు ♦ ష్కరమఁటంచుఁ
బలుకకద్దాని స్వాధీన ♦ పఱుచు సుహిత.

యాకోబు 3: 1—18.

68. పాపకూపమునఁబడఁగ ♦ లేపినరుల
నిష్కళంకులఁ జేసిన ♦ నిర్మలాత్మ
వేఁడక చరించుచోఁ గీడు ♦ మూఁడకున్నె?
మున్గఁ బాసిన మత్స్యంబు ♦ మాడ్కి సుహిత.

మత్తయి 12: 31—32.

69. క్రీస్తువమునుగడకుఁగడు ♦ వాస్తవముగ
జ్ఞానయుతమగు నాత్మపై ♦ ధ్యానమందు
మంచియాత్మఫలముల ఫ ♦ లించు నతఁడు
సృష్టిపయిఁబరు కాధారమా ♦ విధము సుహిత.

రోమా 8: 9.

70. దేవమంత్రముల్ సర్వముఁ ♦ దెల్లముగను
జగతి సత్కార్యముల సల్పఁ ♦ శక్తి నొసఁగుఁ
బాపవంఛలు దన్వ్వులఁ ♦ బొలుఁగొనఁ
బరమపవిత్రాత్మ సాయముఁ ♦ బడయు సుహిత.

యోహాను 14: 16—17; గలతియ 5: 25.

71. మాయమాయర లోకంబు ♦ మాయగదర?
సర్వమాయెర మాయగ ♦ నుర్విమీఁద
మాయకాయము ధరియించి ♦ మాయకోస
మిట్టిదురవస్థ సైఁచుట ♦ దేల? సుహిత.

ప్రసంగి 1: 2—3.

72. ధరణియందుండు సకలము♦దైవమునదె
నరున కొక్కింతయును హక్కు♦దొరకదిందు
జేనెఁడైనను స్థలమిలఁ♦గానఁగలనె?
యాత్రఁ జేయుచునున్నార♦మరయ సుహిత.

ప్రసంగి 5: 15—16; కొలొస్సై 1: 16—17.

73. జీవితాదులు క్షయమంచు♦నీవు నమ్ము
తనువు శాశ్వతమని మతిఁ♦దలఁపఁబోకు
క్రమముగా జరామరణముల్♦గల్గుచున్న?
నేఁడో యెల్లియొ మనచావు♦నిజము సుహిత.

కీర్తనలు 39: 4—5.

74. పాతకమునకు మరణము♦వేతనంబు
గాన నీమనోవాక్కాయ♦కర్మములను
బావనంబుగ నుంచఁగ♦పాటుకొంచు
నీశు సేవను గావింపు♦మెపుడు సుహిత.

రోమా 6: 23.

75. దురితముఁద్యజించి దానికై♦దుఃఖపడుచు
నాత్మజన్మము నొందన ము♦ఖ్యము సుమిత్ర
యెవఁడు తజ్జన్మమును బొంద♦నిష్టపడఁడో
వాఁడు పరలోకముం జేర♦లేఁడు సుహిత.

యోహాను 3: 5.

76\. విభుఁడు నరత మాశీర్వాద♦వితతిఁ బంపు
జ్ఞానము సునీతి పొరయును♦గాన శ్రద్ధఁ
గరము సచ్చరితంబులఁ♦గఱచు టెంతో
యుచితమని యెంచియు నభ్య♦సించు సుహిత.

సామెతలు 10: 7.

77\. లోకికార్థముఁ గోరిన♦లాభ మేమి?
యేసు నమ్మిన రక్షణ♦మిత్రుల లభించు
ననుసరింతువా లోకము♦ఘన యెహోవా?
రెండు గుఱ్ఱాల నెక్కెడు♦రీతి సుహిత.

మత్తయి 6: 24.

78\. కర్త యాజ్ఞతి మీఱుట♦కలుషమంచు
నెంచి ఋజువర్తనమున వ♦ర్తించు చీవు
పూర్ణహృదయము నంబరి♦పూర్ణశక్తి
దైనచిత్తమీము సిద్ధింపఁ♦దలఁచు సుహిత.

యాకోబు 2: 10.

79\. దోషరోగంబునకుఁ బర♦మౌషధంబు
కడుఁ బ్రశస్తమా యేసుర♦క్తంబసూవె
రక్తమున శుద్ధినొంది వి♦ముక్తుఁడైన
భక్తపరుఁడు సురక్షముఁ♦బడయు సుహిత.

I యోహాను 1: 7; ఎఫెసీ 1: 7.

80. వినుమి సైతాను శోధింపఁ ♦ జనెడి తఱిని
ధైర్యవిశ్వాసములఁ గూడి ♦ స్థైర్యముగను
దాని నెదిరించు భీతిల్లి ♦ తత్క్షణంబ
పాఱునయ్యది శునకమ్ము ♦ పగిది సుహిత

యాకోబు 4: 7.

81. శుభవసన్నము ధరియింప ♦ గుడ్డలను స
దా నొసంగి జ్ఞానము నుచి ♦ తముగ నిచ్చి
కష్టసుఖముల నినుఁ బేర్మిఁ ♦ గాచుచున్న
ప్రేమమూర్తిని బ్రీతిఁ బ్రే ♦ మించు సుహిత.

ఫిలిప్పీ 4: 6—7; కీర్తనలు 136 అ.

82. మహిమమును వీడి పాపిష్ఠి ♦ మహికి వచ్చి
కన్యకామణి మరియాంబ ♦ గర్భమునను
బుట్టి కడు బాధలను బొందె ♦ బెట్టిదముగ
నిన్ను మమ్ములఁ గావ యే ♦ సన్న సుహిత.

మత్తయి 1: 25.

83. అహహా! నరపాపపరిహార ♦ యాగమగుచు
యేసు కలుషదూరుని గాను ♦ జేసె నిన్నుఁ
గానఁ దొల్లింటి దుష్క్రియల్ ♦ మాని వైచి
వెంబడించుమి మనయాత్మ ♦ విభుని సుహిత.

గలతీయు 5: 1.

76. విభుఁడు నరత మాశీర్వాద♦వితతిఁబంపు
జ్ఞానము సునీతి ధారయును♦గాన శ్రద్ధఁ
గరము సచ్చరితంబులఁ♦గలుచు లెంతొ
యుంచితమని యెంచియు నభ్య♦సించు సుహిత.

సామెతలు 10: 7.

77. లౌకికార్థముఁ గోరిన♦లాభ మేమి?
యేసు నమ్మిన రక్షణ♦మిత్రులలభించు
ననుసరింతువా లోకము♦ఘన యెహోవా?
రెండు గుఱ్ఱాల నెక్క న♦రీతి సుహిత.

మత్తయి 6: 24.

78. కర్త యాజ్ఞను మీఱుట♦కలుషమంచు
నెంచి ఋజువర్తనమున వ♦ర్తించు చీవు
పూర్ణహృదయము నంబరి♦పూర్ణశక్తి
దైవచిత్తము సిద్ధింపఁ♦దలఁచు సుహిత.

యాకోబు 2: 10.

79. దోషరోగంబునకుఁ బర♦మౌషధంబు
కడుఁబవిత్ర మా యేసుర♦క్తంబసూవె
రక్తమున శుద్ధినొంది వి♦ముక్తుఁడైన
భక్తిపరుఁడు సురక్షముఁ♦బడయు సుహిత.

I యోహాను 1: 7; ఎఫెసీ 1: 7.

80. వినుము సైతాను శోధింపఁ♦జనెడి తఱిని
ధైర్యవిశ్వాసములఁగూడి♦స్థైర్యముగను
దాని నెదిరించు భీతిల్లి♦తత్క్షణంబ
పాఱునయ్యది శునకమ్ము♦పగిది సుహిత
యాకోబు 4: 7.

81. కుసుమవసన్నము ధరియింప♦గుర్తులను స
దామొసంగి జ్ఞానము నుచి♦తముగ నిచ్చి
కష్టసుఖములనినుఁ జేర్మిఁ♦గాచు నున్న
ప్రేమమూర్తిని బ్రీతిఁ బ్రే♦మించు సుహిత.
పిలిప్పీ 4: 6—7; కీర్తనలు 136 అ.

82. మహిమమును వీడి పాపిష్ఠి♦మహికి వచ్చి
కన్యకామణి మరియంబ♦గర్భమునను
బుట్టి కష్టబాధలను బొంది♦బెట్టిదముగ
నిన్ను మమ్ములఁ గావ యే♦సన్న సుహిత.
మత్తయి 1: 25.

83. అహహా! నరపాపపరిహార♦యాగమగుచు
యేసు కలుషదూరుని గాను♦జేసె నిన్నుఁ
గానఁ దొల్లింటి దుష్క్రియల్♦మాని వేచి
వెంబడించుము మనయాత్మ♦విభుని సుహిత.
గలతీ 5: 1.

84. స్వర్గమార్గము నిత్యజీ♦వమ్ము సత్య
ముసయి చెన్నారు చిన్నారి♦మోక్షపతిని
బూజసల్పిన సద్గుణ♦ములు సమర్చి
తనదు పజ్జఁ జేర్చుననుమీ♦తనర సుహిత.

యోహాను 14: 6.

85. కార్యములయందు ధన్యమౌ♦కార్యమరయ
సువార్తఁ గ్రొపారకుణఁ♦జాటుటగద?
యిట్టి సత్కార్యమును సల్పు♦సిపుడె లేచి
త్వరగ సిద్ధపడి ధృతిని♦దాల్చు సుహిత.

11 తిమోతెయు 4: 5.

86. యేసుక్రీస్తుఁడె జగముల♦కీశుఁడౌచుఁ
బాపమర్త్యులకును దొడ్డ♦ప్రాపఁటంచు
శిష్టదుష్టులఁ దగ దీమ♦ర్పించు నంచు
నెల్లరకుఁ నయూసద్వార్తఁ♦జల్లు సుహిత.

మార్కు 13: 10; తీతు 2: 13; ప్రకటన 19: 16.

87. క్షేత్రవిస్తారమైయుండెఁ♦గోఁతగాండ్రు
కొఱకుఁ బ్రార్థించుఁడని క్రీస్తు♦కోరెఁగనుకఁ
బంచఖండములందలి♦ప్రజకుఁజాటు
క్రీస్తు సేవకార్థమ్ము ప్రా♦ర్థించు సుహిత.

లూకా 10: 2.

88. రాజితంబగు నీసువా♦ర్తాభరంబు
మోపఁబడెఁబ్రతివానిపై♦మోదముగఁ
బ్రేమసాత్వికములతోడ♦స్వామిసేవఁ
జేయకున్నచో వెలయునే♦హాయి? సుహిత.

I కొరింథీ 9: 16.

89. మానవసురక్షకునకు సిల్వ♦మ్రానిమీఁదఁ
బ్రాణము బెట్టినట్టి యా♦రక్షకునికిఁ
బూర్ణవిశ్వాసమున సేవఁ♦బూనిచేసి
యనువు నొసఁగఁదెగింతువా?♦యనని సుహిత.

గలతీ 5: 7—8.

90. దీవెనలని భరించుచుఁ♦దిట్లనెల్లఁ
దొడవులని యెంచి తొడగుచుఁ♦దొంగరలను
బ్రాణభంగమునకు సహా♦భయము పడక
ధైర్యముగ వార్తఁ బ్రకటింపఁ♦దగును సుహిత.

I పేతురు 4: 16; మత్తయి 5: 11—12; అ. కా. 5:41; యాకోబు 5:10.

91. ప్రభుసునామము వ్యాపింపఁ♦బ్రకటితముగ
లోభమును జేయక ప్రథమ♦లాభమొసఁగు
మప్పుడభివృద్ధినొందెడ♦నధికముగను
దోడఁ జెలములు నిండవె?♦జూడ సుహిత.

సామెతలు 3: 9; I కొరింథీ 16: 2.

84\. స్వర్గమార్గము నిత్యజీ♦వమ్ము సత్య
మునయి చెన్నారు చిన్నారి♦మోక్షపతిని
బూజనల్పిన సద్గుణ♦ముల సమర్చి
తనదు పజ్జ జేర్చునుసుమీ♦తనర సుహిత.

యోహాను 14: 6

85\. కార్యములయందు ధన్యమౌ♦కార్యమరయ
క్రీస్తువార్తఁ బ్రచారణఁ♦జాటుటగదె?
యిట్టి సత్కార్యమును సల్ప♦నిప్పుడె లేచి
త్వరగ సిద్ధపడి ధృతిని♦దాల్చు సుహిత.

II తిమోతెయు 4: 5.

86\. యేసుక్రీస్తుండె జగముల♦కీశుండగుచుఁ
బాపమర్త్యులకును దోడ్ప♦ప్రాపఁటుంచు
శిష్టదుష్టులఁ దండింప♦నెంచు నంచు
నెల్లరకుఁ దయాసద్వార్తఁ♦జల్లు సుహిత.

మార్కు 13: 10; తీతు 2: 13; ప్రకటన 19: 16.

87\. క్షేత్రవిస్తారమైయుండెఁ♦గోఁతగాండ్రు
కొఱకుఁ బ్రార్థించుఁడని క్రీస్తు♦కోరెఁగనుకఁ
బంచఖండములందలి♦ప్రజకుఁ జాటు
క్రీస్తు సేవకార్థమ్ము ప్రా♦ర్థించు సుహిత.

లూకా 10: 2.

88. రాజితంబగు నీసువా♦ర్తాభరంబు
మోపఁబడెఁబ్రతివానిపై♦మోదమునఁ
బ్రేమసాత్వికములతోడ♦స్వామిసేవఁ
జేయకున్నచో నెలయునే♦హాయి? సుహిత.

I కొరింథీ 9: 16.

89. మానవసుతుఁడౌను సిల్వ♦మ్రానిమీఁదఁ
బ్రాణమును బెట్టినట్టి యా♦రక్షకునికిఁ
బూర్ణవిశ్వాసమున సేవఁ♦బూనిచేసి
యనువు నొసఁగఁ దెగింతువా?♦యువని సుహిత.

రోమా 5: 7—8.

90. దీవనలని భరించుచుఁ♦దిట్లనెల్లఁ
దొడవులని యెంచి తొడగుచుఁ♦దొంతరలను
బ్రాణభంగమునకు సహా♦భయమునుపడక
ధైర్యముగ వార్తఁ బ్రకటింపఁ♦దగును సుహిత.

I పేతురు 4: 16; మత్తయి 5: 11—12; అ. కా. 5:41; యాకోబు 5:10.

91. ప్రభుసునామము వ్యాపింపఁ♦బ్రకటితముగ
లోభమును జేయక ప్రధమ♦లాభమొసఁగు
మప్పుడభివృద్ధినొందెడ♦నధికముగను
దోడఁ జెలములు నిండవే?♦జూడ సుహిత.

సామెతలు 3: 9; I కొరింథీ 16: 2.

92. సర్వరాష్ట్రకులకు వార్తఁ♦జాటి విశ్వ
సించువారికి నీయుఁడి♦ముంచడంబు
నమ్మనొల్లని పతితుల♦నారకమునఁ
జేరి చెడనంచు మనస్వామి♦సెప్పె సుహిత.
మార్కు 16: 15—16.

93. మనము నిదురించు గడియలోఁ♦జనెడి దొంగ
భంగిఁ జనుదెంచుఁ గటకటా♦ప్రభువుదినము
దాన నాయుత్తముగనుండ♦మానవలదు
దీపముండఁగ నిల్లూడ్వఁ♦దెలియు సుహిత
1 తెస్సలొనీక 5: 1—2.

94. శ్రీఘనేశుఁడు విజయంబు♦సేయఁబూను
కాలమాసన్న మాయెను♦గనుక నిప్పుడె
హృదయశుద్ధత నెసనొంది♦యేసునమ్మి
పాపదూరుఁడవై యుండు♦పరఁగ సుహిత.
మార్కు 1: 15.

95. క్రీస్తు రాకడకును దొల్లి♦విస్తరించి
ధరణి కంపించుచుండు యు♦ద్ధములు రేఁగు
వినుమ బద్ధప్రవక్తలు♦విస్తరింతురి
కఱవులచ్చట నచ్చటఁ♦గల్గు సుహిత.
మార్కు 13: 6—8.

96. మఱియు వేదనల్ ప్రాప్తించుఁ♦దఱచుగాను
గూఱుతులాకాశమున మొగి♦జరుగుగాన
యేసునాగమమదియని♦యెంచకీవు
ప్రభుని సంధింపనాయత్త♦పడుము సుహిత.

మార్కు. 13: 24, 37.

7. సరగఁగోటి సూర్యప్రకా♦శతను దాల్చి
దూతసైన్యంబుతోఁ గ్రీస్తు♦భూతలముకు
మేఘములయందు వచ్చి య♦మోఘముగను
శ్రేష్ఠజనంబులఁ దనపజ్జఁ♦జేర్చు సుహిత

మత్తయి 24: 30.

98. దూతకడబూరనూదఁగ♦నూఁతవినుచౌ
క్షయశరీరంబుల విడచి♦సకలమనుజు
లక్షయంబగు కాయంబు♦లవధరించి
నృపుని మ్రోలను నిలుచుందు♦రపుడు సుహిత.

I కొరంథి 15 51—54.

99. అచట రాజు విమర్శించి♦న్యాయవిధిగ
నెవని క్రియలచొప్పున వాని♦కిచ్చి ఫలము
దుర్జనుల నరకంబులోఁ♦ద్రోయఁబనిచి
సజ్జనాళికి నిడును మో♦క్షమును సుహిత.

సామెతలు 12: 14; మత్తయి 16: 27; 25: 46.

100. లోకరక్షకు నాజ్ఞలఁ • బ్రాకటముగఁ
బూర్ణభక్తిని గైకొమ్ము • పుడిమినవియు
నీకు దీర్ఘాయురారోగ్య • నిత్య సుఖము
నొసఁగి రక్షణముం జూపు • నోనర సుహిత.

సామెతలు 3: 1—2.

101. పామరాళికి రక్షణ • పథము పొసఁగ
జ్ఞానహీనులకుఁ బరమ • జ్ఞాన మొసఁగ
సత్యవేదపు రత్నముల్ • శతకముగ ర
చించె మల్లెల డేవిడ్ ప • ఠించు సుహిత.

సామెతలు 1: 1—4.

సమాప్తి.

సుమతీ శతకము

13200